A-0001174

సంపుటము - VII
నెం. - 1

21 జూలై, 1997
సోమవారము,
(శక సం 1919),
ఆషాఢం - 30

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | పేజి నెం. |
|---|---|
| సంతాప ప్రతిపాదనలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభ్యులు శ్రీ దాస్యం ప్రణయ భాస్కర్ మృతిపట్ల | |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది
1997.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్ డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి.వి శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్ కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి సత్యనారాయణ |
| | | శ్రీ కె వి డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్ వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధీ |
| | | శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికారిక నివేదిక

(పదకొండవ సమావేశము : మొదటి రోజు)

---

సోమవారము, 21 జూలై, 1997

---

(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

### సంతాప ప్రతిపాదన
### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభ్యులు
### శ్రీ దాస్యం ప్రణయ భాస్కర్ మృతిపట్ల

Mr. Speaker:- The Leader of the House will move the Condolence Motion on the demise of Sri Dasyam Pranay Bhaskar.

Sri N. Chandrababu Naidu (Chief Minister).- Sir, I beg to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Dasyam Pranay Bhaskar, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – అధ్యక్షా, ప్రణయ భాస్కర్‌గారు మార్చి 15వ తేదీ, 1956 లో జన్మించి జూలై 6వ తేదీ 1997లో మరణించారు అతి చిన్న వయస్సు 41 సంవత్సరముల వయస్సులోనే మరణించడం జరిగింది ప్రణయ భాస్కర్ గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు చిన్నవాడైనా చాలా సౌమ్యుడుగా, సహృదయుడుగా యువతరంలో కాని, పెద్దతరంలో కాని అందరితో కలసిమెలసి తిరుగుతూ మంచి పేరు తెచ్చుకోవడం

జరిగింది వృత్తి రీత్యా న్యాయవాది అంతేకాకుండా మంచి విద్యను అభ్యసించారు ఎం ఎ లిట్, ఎం ఎ పొలిటికల్ సైన్సు, డిప్లమోలు పచ్చి టి ఆర్ డి, డి పి ఎం ఐ ఆర్ అలాగే లా డిగ్రీ కూడా సంపాదించుకోవడం జరిగింది విద్యార్థి దశనుండి స్టూడెంటు లీడరుగా ఉండి మంచి పేరుతెచ్చుకొన్నారు 1979–80 సంవత్సరంలో హనుమకొండలోని డిగ్రీ కళాశాలలో విద్యార్థి సంఘానికి సెక్రటరీగా పనిచేశారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో ఉండి 1986లో తెలుగు యువత కార్యవర్గ సభ్యుడిగా 1988–89, 1990–92 మధ్య కాలంలో వరంగల్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు 1994లో హనుమకొండ నియోజకవర్గంనుంచి ఎం ఎల్ ఏ కావడం జరిగింది. 1994లో ఎన్నికలు అయిన వెంటనే 6 మంది క్యాబినెట్ సభ్యులలోను వీరిని ఒకరుగా తీసుకోవడం జరిగింది అతనికి క్రీడలు అంటే మంచి అభిలాష ఉండేది అందుకనే క్రీడలు, యువజన శాఖను వీరికి ఇవ్వడం జరిగింది దురదృష్టం సుమారు 1–1/2 సంవత్సరములనుంచి ఆయన క్యాన్సర్ వ్యాధితో బాధపడడం జరిగింది కొంతవరకు హైదరాబాదులోనే ట్రీట్‌మెంట్ తీసుకొన్నారు నాకు తెలిసిన తరువాత అమెరికా వెళ్ళమని చెప్పాను అక్కడ ట్రీట్‌మెంటు తీసుకొన్నారు అక్కడనుంచి తిరిగి వచ్చిన తరువాత చాలా ఉత్సాహంగా ఆయన ఉండడం జరిగింది మళ్ళీ కొన్ని రోజులలోనే హెల్తు డిటీరియేటు కావడం మళ్ళీ ఆసుపత్రిలో చేరి 6 7 97 తారీఖున సాయంత్రం 5 30 నిముషములకు ఆయన మరణించడం జరిగింది చిన్న వయస్సులోనే చనిపోయినా మంచి పేరు తెచ్చుకొని అందరికి మంచి మిత్రుడుగా, మంచి వ్యక్తిగా చనిపోయిరానరని నేను మీకు తెలియచేసు కొంటున్నాను తెలుగుదేశం పార్టీ ఒక శాసనసభ్యుడిని, మంచి నాయకుడ్ని ఒక ప్రజా సేవకుడిని కోల్పోవడం జరిగింది ఆయన చనిపోయే ముందు కళ్ళను దానం చేస్తాను అని చెప్పి వీలునామాను వ్రాయించాడని చెప్పి నేను మీకు తెలియచేసుకొంటున్నాను ఆయన చివరి వరకు ఏదో సేవ చేయాలనే తపనతోనే కళ్ళను కూడా దానం చేశారని మీకు తెలియచేసు కొంటున్నాను అలాంటి వ్యక్తి చనిపోవడం విచారకరం సమాజంలో అందరం కూడా ఎప్పుడో ఒకసారి చనిపోతాము మనం బ్రతికి వున్నప్పుడు ఏమి చేస్తామో సమాజంలో ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకొంటారని నేను మీకు తెలియచేసుకొంటున్నాను అలాంటి చెరగని ముద్రని ఆయన ప్రజల ముందర పెట్టి చనిపోయారు మా పార్టీ తరఫున విచారాన్ని వ్యక్తం చేస్తూ, సానుభూతిని తెలియచేస్తూ వారి కుటుంబంలోని సభ్యులకు, బంధుమిత్రులకు అందరికి కూడా సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని మనస్ఫూర్తిగా కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

శ్రీ పి జనార్దన్‌రెడ్డి (ఖైరతాబాద్) – అధ్యక్షా, ప్రణయ భాస్కర్‌గారు వరంగల్ జిల్లాలోని వడ్డేపల్లి గ్రామంలో మార్చి 15వ తేదీన 1956లో జన్మించడం జరిగింది వారు విద్యార్థి దశనుంచే విద్యార్థి సంఘాలలో పాల్గొన్నారు. శ్రీ ఎన్ టి రామారావుగారు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ టికెట్టుపైన 1994లో జరిగిన ఎన్నికలలో మొట్టమొదటిసారిగా పోటీచేసి ఎన్నికకాబడ్డారు. వారు తెలుగుదేశం పార్టీ ఎం ఎల్ ఏ అయినప్పటికి ఇతర

పార్టీల వాళ్ళతో కూడా కలిసిమెలిసి ఉన్న వ్యక్తి ముఖ్యంగా ఆయన ఎప్పుడూ [illegible] సమస్యల విషయంలో కానీ, మిగతా విషయాలలో కానీ పరిష్కరించేవారు మంత్రిగా ఉన్నప్పుడు సాయం చేయాలని ఉద్దేశ్యంపెట్టుకొని సాయం చేసేవారు శ్రీ ఎన్ టి రామారావుగారు మొట్టమొదటి సారిగా వారిని క్యాబినెట్‌లోకి తీసుకోవడం జరిగింది శ్రీ ఎన్ టి రామారావుగారు వారికి ఎం ఎల్ ఏ టిక్కెట్టు ఇచ్చి మంత్రిగా గౌరవించినందుకు శ్రీ ఎన్ టి రామారావు పదవినుంచి దిగిపోతే వారికి మద్దతు ప్రకటిస్తూ వారి వెంబడే కష్ట కాలంలో ఉన్నారు ఇది మనం మరచిపోలేనటువంటి సంఘటన. శ్రీ ఎన్ టి రామారావు పదవినుంచి దిగిపోయినప్పుడు ఆయన పదవి పోయినా, పదవి ఉన్నా వారి వెంబడే ఉండడం జరిగింది ఇటువంటివి మరచిపోలేనటువంటి విషయాలు మీ దృష్టికి తీసుకొస్తున్నాను అటువంటి వ్యక్తిని కోల్పోవడం మనందరికి ఎంతో బాధాకరంగా ఉంది ఒక సంవత్సరంనుంచి ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఒక ప్రయివేటు నర్సింగ్ హోంలో ట్రీట్మెంట్ తీసుకొన్నాడు అమెరికా వెళ్ళివచ్చిన తరువాత నిమ్స్‌లో చేరి వారు చివరి శ్వాస వదలడం జరిగింది వారి తండ్రి లింగయ్యగారు వరంగల్‌లో 17వ తేదీన సంతాప సభ జరిగినప్పుడు ఆ సభలో వారి బాధను ఆవేదనను తెలియచేయడం జరిగింది "నా కుమారుడికి ఒక ఆక్సిజన్ సిలిండరు ఇచ్చినట్లయితే చనిపోకపోయేవాడేమో' డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే చనిపోవడం జరిగింది" అని అన్నట్లు నేను పేపర్లలో చదవడం జరిగింది నిమ్స్ ఆసుపత్రిలో ఎం ఎల్ ఏ కే ఇటువంటి పరిస్థితి ఉంటే సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో వారి తండ్రి ఆవేదనతో చెప్పడం జరిగింది ఆ డాక్టర్లు నా ముందర ఉంటే నాకు ఉరిశిక్ష పడినా సరేకాని వారిని మర్డర్ చేస్తానని చెప్పడం జరిగింది ఒక శాసనసభ్యుడు వారి బంధువుల మధ్య ఉన్నప్పుడు డాక్టర్లు సరిగా ట్రీట్మెంట్ ఇవ్వకపోవడం ఎంతో బాధాకరం, విచారకరం ప్రణయ భాస్కర్‌గారు మంచి వ్యక్తి, ఉన్నత విలువలుకల వ్యక్తి ఆ వ్యక్తిని కోల్పోవడం ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకే కాక రాష్ట్రానికి తీరని లోటని, మీద్వారా నేను ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి మా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి (నర్సాపూర్) — అధ్యక్షా, ప్రణయ భాస్కర్‌గారు 41 సంవత్సరముల వయస్సులోనే మరణించడం జరిగింది ఆయన ఉన్నత విద్యాభ్యాసం చేశారు, నిరాడంబర జీవి శ్రీ ఎన్ టి రామారావుగారు ఆయనను మొదటిసారిగా మంత్రివర్గంలోకి తీసుకోవడం జరిగింది క్రీడా రంగంలోను, యువజనరంగంలోను అనుభవమున్న వ్యక్తి ఆయన అందరితోను కలిసిమెలిసి ఉండే నిరాడంబర జీవి. వారు ఎలాంటి మచ్చ లేకుండా రాజకీయ జీవితం గడపడం జరిగింది ప్రధానంగా వారికి క్రూరమైన క్యాన్సర్ వ్యాధి రావడం దురదృష్టకరం వారు అమెరికాకు వెళ్ళి చికిత్స కూడా పొందారు. అనివార్య పరిస్థితులలో ఇక్కడకు వచ్చిన తరువాత క్యాన్సర్ వ్యాధి విస్తృతం అవడంవల్ల వారు మరణించడం జరిగింది రాష్ట్రానికి చాలా నష్టం అని మన రాజకీయాలకు కూడా

నష్టం అని నేను భావిస్తున్నాను ప్రధానంగా అదృష్టాయిచు చనిపోవడం చాలా పెద్ద నష్టం ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ మా కమ్యూనిస్టు పార్టీ వైపునుంచి వారి మృతికి తీవ్రమైన సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ నేను ముగిస్తున్నాను.

10.10 ఉ శ్రీ టి వెంకటేశ్వరరావు (మధిర) - అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు ఇటీవల మరణించిన ప్రణయ భాస్కర్ మృతిపట్ల ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను ప్రణయ భాస్కర్‌గారు హైస్కూలు చదువువరకు ఖమ్మంలోనే చదువుకున్నారు. అతిచిన్న వయసులోనే శాసనసభ్యుడు అయ్యారు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావుగారు ఆయనలో ఉన్న ప్రతిభను గుర్తించి మంచి పోర్ట్‌ఫోలియో ఇచ్చారు ఆయన ఆ పోర్ట్‌ఫోలియోకు పూర్తి న్యాయం చేకూర్చారు ప్రణయ భాస్కర్ మంచి స్నేహశీలి, సరళస్వభావి మరియు కలుపుగోలుతనం కల వ్యక్తి సమస్యలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడంలో ఆయన మంచి చొరవ తీసుకునేవారు ఆయన అమెరికా వైద్యం నిమిత్తం పోబోయే ముందు నేను, ఆయన, మరొక మంత్రి ముఖ్య మంత్రిగారి వద్దకు పోయాము ఎంత డబ్బు ఖర్చు అయినప్పటికీ వైద్యం చేపిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు అయితే దురదృష్టవశాత్తు అమెరికాలో వైద్యం చేపించుకుని తిరిగివచ్చినప్పటికీ మృత్యువు ఆయనను కబళించింది దేశంలో ఉన్నటువంటి ప్రస్తుత పరిస్థితులలో ఇలాంటి యువకులైన మేధావంతుల అవసరం ఉన్నది ఒకమంచి సుశిక్షితుడైన కార్యకర్తను తెలుగుదేశం పార్టీ కోల్పోయింది మన రాష్ట్రం కూడా ఒక మంచి యువ రాజకీయవేత్తను కోల్పోయింది మృత్యువువాత పడిన వారికి మా పార్టీ తరపున, నా తరఫున సంతాపాన్ని తెలియచేస్తున్నాను మీరు ఇచ్చిన అవకాశానికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి) – అధ్యక్షా, అతి సామాన్యమైన పేద కుటుంబంలో జనియించిన ప్రణయ భాస్కర్ తన స్వయంకృషితో అతిరథ మహారథులు ఉన్నటువంటి ఆ జిల్లాలో రాజకీయాలలో ముందుకు రావటం, ఎన్నికలలో గెలవటం, అప్పటి ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించి మంత్రిగా కూడా కావటం నిజంగా ఎంతో గొప్ప విషయం ఒక సామాన్య కార్యకర్తనుండి ఈ దశకు ఎదిగిన అతని కృషిని కొనియాడక తప్పదు అయితే అతి చిన్న వయసులోనే మృత్యువు ప్రణయ భాస్కర్‌ను కబళించటం దురదృష్ట కరమైన విషయం ప్రణయ భాస్కర్ తన మంత్రి పదవీబాధ్యతలు నిర్వహించినప్పుడు చాలా చెక్కగా పనిచేసేవాడు, ఎంతో చురుగ్గా ఉండేవాడు రాష్ట్ర శాసనసభా కార్యక్రమాలు అయిన తరువాత జరిగెడి సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రధానపాత్రవహించి అందరిని ఆకర్షించే వ్యక్తిగా ప్రణయ భాస్కర్‌కు మంచి పేరుంది ప్రణయ భాస్కర్ కుటుంబానికి మా పార్టీ తరఫున నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- جناب اسپیکر صاحب اس نوجوان کی موت پر ہمیں حیرت لگ رہی ہے۔ وہ ایک غریب خاندان میں پیدا ہوئے تھے۔ وہ اعلیٰ تعلیم حاصل کئے تھے۔ اس کے بعد وہ سیاست سے وابستہ ہوئے تھے۔ تلگو دیشم پارٹی سے پہلی مرتبہ اس اسمبلی کی رکنیت کی حیثیت سے منتخب ہوئے۔ اسکے بعد وہ وزیر بھی بنے۔ وہ ایک ایسے مرض میں مبتلا ہو گئے جس کی وجہ سے ان کی موت واقع ہو گئی۔ ان کے انتقال پر نہ صرف ان کے افراد خاندان بلکہ سارے دیش کا نقصان ہوا۔ مرحوم کے افراد خاندان کے غم میں ہم اور ہماری پارٹی برابر کی شریک ہے۔ چیف منسٹر صاحب نے جو تعزیتی قرارداد پیش کئے ہیں اسکی ہماری پارٹی تائید کرتی ہے۔

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి (పాతపట్నం) – అధ్యక్షా, ఎంత వయసు వరకు బ్రతికారనేది కాదు ముఖ్యం, ఎంత జ్ఞానంతో బ్రతికారనేదే ముఖ్యం ప్రణయ భాస్కర్ ఎంతో చిన్న వయసులోనే ఆధ్యాత్మిక చింతన, సంస్కారం, విజ్ఞానం అలవరుచుకున్న వ్యక్తి ఒక ప్రత్యేకమైన, విలక్షణమైన వ్యక్తిత్వంతో ప్రణయ భాస్కర్ అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారు నన్ను, ఎన్ టి ఆర్ గారిని తల్లిదండ్రులుగా భావించే వ్యక్తి ఆయన మా ఫోటోలు పెట్టి పూజ చేసిన వ్యక్తి ప్రణయ భాస్కర్, చిన్న వయసులోనే ఎన్ టి ఆర్ అభిమానాన్ని పొందగలిగాడు దేశానికి ఏదో చేయాలనే తపనతో ఎప్పుడూ ఉండేవాడు మొట్టమొదటిసారి దయాకర్‌రెడ్డిగారు ఫోన్ చేసి "అమ్మా, మీ అబ్బాయి ప్రణయ భాస్కర్ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యాడు" అని చెప్పారు మొదట ఆయనకు వచ్చిన జబ్బు గురించి డాక్టర్ నాకే చెప్పారు వెంటనే ఆయన కుటుంబ సభ్యులకు ఆయన జబ్బు విషయం గురించి చెప్పొద్దని నేను చెప్పాను ఆ సమయంలోనే ఎన్.టి ఆర్ తెలుగుదేశం పార్టీ తరఫున సహాయం చేయటం కూడా జరిగింది ఆయన జబ్బు కారణంగా పార్టీ మారారు తప్ప వేరేది కాదని తెలియచేస్తున్నాను కేన్సర్ వచ్చినప్పటికీ కొందరు వ్యక్తులు ఎన్నో సంవత్సరములు బ్రతుకుతుండగా ప్రణయ భాస్కర్ కేన్సర్ వచ్చిన ఒక సంవత్సరంలోనే చనిపోవటం బాధాకరమైన విషయం కాకిలాగ కలకాలం బ్రతికేకంటే హంసలాగ ఒక్క రోజు బ్రతికితే చాలని అనుకున్నాడేమో! వారి కుటుంబానికి ఎన్ టి ఆర్ తెలుగుదేశం పార్టీ తరఫున నా సానుభూతిని తెలియచేస్తున్నాను ఈ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు

శ్రీ కడియం శ్రీహరి – అధ్యక్షా, దాస్యం ప్రణయ భాస్కర్ మృతిపట్ల గౌరవ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను ప్రణయ భాస్కర్ మృతి వరంగల్ జిల్లా ప్రజానీకానికి ఒక తీరని లోటు. ప్రణయ భాస్కర్ విద్యార్థి దశనుండి చురుకుగా రాజకీయాలలో పాల్గొన్న వ్యక్తి రాజకీయాలలో ఒక చురుకైన కార్యకర్తగా పాల్గొంటూ అనతి కాలంలోనే ఒక మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు 1987లో నేను తెలుగుదేశం పార్టీలో చేరినప్పటినుండి 1993 వరకు మేము ఇరువురము వరంగల్ జిల్లా తెలుగుదేశం పార్టీకి నేను అధ్యక్షుడిగా, ఆయన కార్యదర్శిగా దాదాపు 6 సంవత్సరములు

పనిచేశాము ఈ 6 సంవత్సరములు మేము ఇప్పటి రం అన్నదమ్ముల వలె వరంగల్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పెంచుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయటం జరిగింది ప్రణయ భాస్కర్ ప్రధానంగా పేదల పక్షపాతి ఆనాడు అజాంజాహి మిల్స్ పరిరక్షణ ఉద్యమం, వరద కాలువ ఉద్యమం, హయగ్రీవా చారి భూ కుంభకోణమునకు సంబంధించి అనేక ఉద్యమాలలో అన్ని రాజకీయ పార్టీలను ఒక వేదికపైకి తీసుకువచ్చి

10 20 ఉ

పోరాటం చేసిన వ్యక్తి. ఆ విధంగా ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ అతి తొందరలోనే ఆయన ఒక మంచి నాయకునిగా గుర్తింపు పొందడం జరిగింది ఆయన జీవితమంతా పోరాటంతోనే ముడిపడి ఉంది జిల్లా పార్టీ కార్యదర్శిగా కావడానికి కూడా ఆయన పోరాటం చేయవలసిన అవసరమొచ్చింది 1994వ సంవత్సరంలో శాసనసభ టికెట్‌కొరకు కూడా తీవ్రమైన ఒత్తిడికి తట్టుకొని పోరాటం చేసిన ఎన్ టి రామారావుగారి ఆశీస్సులతో ఆనాడు టికెట్ పొందడం జరిగింది 1994 శాసనసభ ఎన్నికలలో హనుమకొండ నియోజకవర్గంనుండి అత్యధిక మెజారిటీతో ప్రజల ఆదరాభిమానాలతో గెలిచారు 1994లో ఎన్.టి రామారావుగారి మంత్రివర్గంలో క్రీడలు, యువజన శాఖమంత్రిగా పనిచేశారు ఆయన ఎల్లప్పుడూ హనుమకొండ నియోజకవర్గ అభివృద్ధి వరంగల్ జిల్లా అభివృద్ధి గురించి, ప్రత్యేకంగా యువకులకు ఉపాధికల్పన గురించి ఆలోచించెడివారు ఎల్లప్పుడు హనుమకొండ నియోజవర్గంలోని కాజీపేటలో ఒక బస్ స్టేషన్ నిర్మాణం చేయించాలని ఆయన ఎం ఎల్ ఏ కాకముందునుంచే ఆలోచించెడివారు ఎం ఎల్ ఏ కాకముందు దాని కోసం నిరాహారదీక్ష కూడా చేశారు ఎం ఎల్ ఏ. కాకముందు, మంత్రి అయిన తరువాత కూడా బస్ స్టేషన్ నిర్మాణం కోసం కృషి చేసిన వ్యక్తి వరంగల్ జిల్లా సమీక్షా మండలి సమావేశంలో కూడా ఆయన మృతికి సంతాపం తెలుపుతూ బస్‌స్టేషన్‌ను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ తీర్మానం కూడా చేయడం జరిగింది. కాబట్టి ప్రణయ భాస్కర్ కోరిక మేరకు కాజీపేటలో ఒక బస్‌స్టేషన్‌ను మంజూరు చేయవలసిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను అంతే గాకుండా వరంగల్ జిల్లాలోని హనుమకొండ నియోజవర్గంలో మొదటిసారిగా ఫ్లోరైడ్ అఫెక్టెడ్ గ్రామాలలో 16 కోట్ల రూపాయలతో ఒక మంచినీటి పథకాన్ని మంజూరు చేయించాలని ఒక ఇండోర్ స్టేడియం కూడా మంజూరు చేయించాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఆ విధంగా ఆయన ఆత్మకు శాంతిని కలిగించాలి

అతిచిన్న వయసులోనే అనుకోని విధంగా ఒక జబ్బు వచ్చింది ఆ జబ్బు గురించి బయటి ప్రపంచానికి తెలియడం చాలా ఆలస్యమైంది ఆ జబ్బు గురించి ముఖ్యమంత్రిగారికి తెలిసిన వెంటనే ఆయన స్పందించిన తీరు వారి కుటుంబ సభ్యులను బాగా సంతృప్తి పరచింది ఆయన పెద్దన్నగారు మాట్లాడుతూ మా తమ్ముడికి కావలసిన వైద్య సౌకర్యాలను ముఖ్యమంత్రిగారు అందజేశారని అందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు ఆయన ఇంటివద్ద ఉన్నప్పుడు, హాస్పిటల్‌లో ఉన్నప్పుడు ఎన్ని పనులున్నా ముఖ్యమంత్రిగారు పరామర్శించి ప్రభుత్వపరంగా వారికి అవసరమైన

వైద్య సౌకర్యాలను కల్పించమని సూచించారు ఆ విధంగా ప్రభుత్వం తరఫున ప్రణయ భాస్కర్‌గారికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలను అందించిన ముఖ్యమంత్రిగారికి నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, ప్రణయ భాస్కర్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఇ దయాకర్‌రావు (వరదన్నపేట) – దాస్యం ప్రణయ భాస్కర్‌గారి మృతికి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను ముఖ్యంగా మిత్రులు దాస్యం ప్రణయ్ భాస్కర్‌గారు చనిపోవడం వ్యక్తిగతంగా నాకు ఒక మంచి మిత్రుడిని పోగొట్టుకున్నాను నేను ఆరవ తరగతి చదివేటప్పుడు వారు 7వ తరగతిలో వున్నారు ఇక్కడున్న మిత్రులు రమేష్‌బాబుగారు 8వ తరగతిలో ఉన్నారు చిన్నతనం నుండి మేము అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నాము 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు, నేను, ప్రణయ భాస్కర్, రమేష్ పార్టీలో చేరడం జరిగింది మేము పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాము. ఈరోజు ఆయన లేకపోవడంవల్ల ఒక మంచి మిత్రుడిని, మా జిల్లాలో ఒక యాక్టివ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తను పోగొట్టు కున్నాము ప్రణయ్ గురించి చాలామంది మిత్రులు చెప్పారు ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అంతేగాకుండా తెలుగుదేశం పార్టీలో ఆయన ఏదైనా పోరాటం చేసి సాధించే వ్యక్తి జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికలలో మూడుసార్లు గెలిచారు ఎం ఎల్ ఏ టికెట్‌ను రెండుసార్లు పోరాటం చేసి సంపాదించారు 1989లో శ్రీ పి వి రంగా రావు చేతిలో ఓడిపోయినా మళ్ళీ ఆయ మీద పోటీ చేయడానికి జిల్లా కార్యదర్శి దగ్గరకు వెళ్ళి టికెట్ సంపాదించడం జరిగింది ఆ విధంగా ఆయన ఎం ఎల్ ఏ గా, మంత్రిగా జిల్లాకు ఎంతో సేవ చేశారు ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కూడా జిల్లా అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ముఖ్యమంత్రిగారితో చర్చించి సాధించారు ఆయనకు క్యాన్సర్ వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగారు స్పందించి ఎన్ని లక్షలు ఖర్చయినా ఖర్చు పెడదామని, ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొందామని ఒకే రోజున డబ్బు శాంక్షన్ చేసి, డాలర్స్‌గా మార్చి ఇప్పించిన ముఖ్యమంత్రిగారికి మా జిల్లా పార్టీ తరఫున, వారి కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను ప్రణయ్‌గారు చనిపోయే ముందు ముఖ్యమంత్రిగారి ఋణాన్ని ఏ రూపంగా తీర్చుకుంటానో అని ఏడవడం జరిగింది చనిపోవడానికి వారం రోజులముందు నేను, కడియం శ్రీహరిగారు, రమేష్‌బాబుగారు వారి ఇంటికి వెళ్ళినప్పుడు మా మీద పడి ఏడుస్తూ, పాత స్మృతులన్నీ ఒకసారి గుర్తుకు తెచ్చు కొని నేను బ్రతకను అంటూ ఏడ్చారు. మేము ఎంత ధైర్యం చెప్పినా ఏడుస్తూనే ఒకసారి ముఖ్యమంత్రిగారిని నా ఇంటికి తీసుకువస్తే వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటానని బాధతో అన్నారు ముఖ్యమంత్రిగారు మీ శరీరం బాగుందనే అనుకుంటున్నారు. మీ పరిస్థితి వారికి తెలియదు, తెలిసిన వెంటనే వారు వస్తారని మేము ఓదార్చడం జరిగింది ముఖ్య మంత్రిగారు రాష్ట్ర స్థాయి పార్టీ సమావేశాలలో బిజీగా ఉన్నప్పటికీ ఈ విషయం వారి దృష్టికి తీసుకురాగానే వారు ప్రణయ్ ఇంటికి వచ్చి ఓదార్చినప్పుడు వారు ముఖ్యమంత్రిగారికి

కృతజ్ఞతలు తెలుపుతూ అరగంట సేపు వారిమీద పడి ఏడవడం జరిగింది ముఖ్యమంత్రిగారు మీకు ఏమీ కాదు అని ధైర్యం చెప్పినా కూడా ఆయన మృత్యువుతో పోరాటం చేసి అలిసి పోయి మృత్యువు ఒడిలోకి చేరడం జరిగింది ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించినప్పుడు ముఖ్యమంత్రిగారు ధైర్యం చెప్పి ఆరోజున నిమ్స్‌లో చేర్పించడం జరిగింది. అందులో చేరిన తరువాత చనిపోవడానికి ఒక రోజుముందు వారిని కలవడం జరిగింది ఏదో చెప్పదలచు కుంటున్నా, నోటినుండి మాట రావడం లేదు. నేను బ్రతికే పరిస్థితి లేదని సైగలతో అన్నారు ఆ రోజు సాయంత్రం అయిదున్నర గంటలకు చనిపోవడానికి ముందే అరగంట సేపు నిమ్స్‌లో వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రిగారు ఓదార్చడం జరిగింది ప్రణయ్

10 30 ఉ భాస్కర్ హాస్పిటల్‌లో వున్నపుడు ఆక్సిజన్ యిచ్చివున్నట్లయితే మరొక అర్ధ గంటనో, గంటనో బ్రతికే అవకాశం వుండేదని ఆయన తండ్రి ఆవేదన చెందారు అయితే అప్పటికే ప్రణయ భాస్కర్ చనిపోయిన విషయం ఆయనకు తెలియదు బ్రతుకుతా డేమోనని ఆశ తప్ప అప్పటికే చనిపోయిన విషయం తెలియక ఆయన ఆవిధంగా ఆవేదన చెందారు హాస్పిటల్ వాళ్ల విషయంలో ఎటువంటి లోపాలు లేవు అందుకే ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను ప్రణయ భాస్కర్ ఆశయాల మేరకు జిల్లాకు చాలా చేయ వలసి వుంటుంది ఆయన క్రీడల మంత్రిగా వున్నప్పుడు స్టేడియం నిర్మాణానికి చొరవ తీసుకోవడం జరిగింది దాన్ని పూర్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. స్టేడియం పూర్తిచేసి దానికి ఆయన పేరు పెట్టాలని కోరుతున్నాను మిత్రులు శ్రీహరిగారు చెప్పినట్లు కాజీపేట బస్ స్టాండ్ నిర్మాణానికి ఆయన 10 సంవత్సరాలు పోరాటం చేసి, నిరాహారదీక్షలు చేసి దాన్ని ఒక స్థాయికి తీసుకురావడం జరిగింది అయితే ఆగిపోయిన ఈ విషయానికి ఒక రూపం వచ్చేటట్లు చేసి బస్ స్టాండ్‌ను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈరోజు ఆయన గురించి చెప్పాలంటే చాలా వుంది . ఆయన చేసుకున్న వివాహం గురించి చెప్పాలంటే, ఒక యాదవ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు ప్రణయ భాస్కర్ పుట్టిన రోజే చనిపోవడం జరిగింది అయితే పుట్టిన రోజే చనిపోవడం చాలా అరుదు ఆయన చాలా సందర్భాలలో వెనుకబడ్డ ప్రాంతాల గురించి, పేద ప్రజల గురించి పోరాటం చేసిన వ్యక్తి ఆయన లేకపోవడం మా జిల్లాకు తీరని లోటు పార్టీ కార్యకర్తగా జిల్లాలో ఆయన లేని లోటును ఎవరూ తీర్చలేనిదని మనవిచేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి).– అధ్యక్షా, మిత్రులు ప్రణయ భాస్కర్ మృతిపట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ప్రణయ భాస్కర్ ఈరోజున మన మధ్యలో లేడు గాని ఆయనతో పరిచయం వున్న వ్యక్తులు గాని స్నేహితులుగాని ఆయన్ని మరచిపోలేరు ; 1994లో తాను హనుమకొండ శాసనసభ్యునిగా ఎన్నికయిన తర్వాత ఎన్ టి ఆర్ మంత్రివర్గంలో సభ్యులుగా వున్నప్పుడు నేను వారిని అభినందించడానికి ఫోను చేసిన సందర్భంలో ఒక

విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చారు నేను వరంగల్‌లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి విద్యార్థిగా వున్నపుడు, విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే సమయంలో, తాను హనుమకొండ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విషయాన్ని గుర్తుచేస్తూ, నా నాయకత్వం పట్ల ఆకర్షితుడై, ఆ స్ఫూర్తితో తాను నాయకత్వం చేపట్టినట్లు చెప్పారు అన్నా, నీకుగాని, నీ నియోజకవర్గంలో కాని ఏమయినా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురా, వాటిని వెంటనే పరిష్కరిస్తాను అని చెప్పిన తమ్ముడు ఈరోజు లేడు తాను అమెరికా వెళుతున్న సమయంలో నన్ను ఎం ఎల్ ఏ. క్వార్టర్స్‌లో కలిసి, తెలంగాణా ప్రాంత సమస్యలపై నేను చేస్తున్న పోరాటాన్ని సాగించవలసిందని కోరగా, ముందు వైద్యం చేయించుకొని రా, తర్వాత ఆలోచిద్దాం, దాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం లేదని చెప్పాను కాని యింత చిన్న వయసులో ప్రణయ భాస్కర్ చనిపోతాడని నేను అనుకోలేదు అమెరికానుంచి తిరిగి వచ్చిన తరువాత తన జన్మభూమైన తెలంగాణా గురించి పోరాడుతానని చెప్పారు అధ్యక్షా, తెలంగాణా విషయమై శాసనసభలో చర్చించే అవకాశం లేదని మీకు తెలుసు దాని విషయమై నేను రాజీనామా చేస్తానన్న మాటను ఈ సందర్భంగా సభ దృష్టికి, తెలంగాణా ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాను తన జన్మభూమి అయినటువంటి తెలంగాణా గురించి ఆలోచించిన వ్యక్తిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను నిన్న ఒక సమావేశంలో ఒక మిత్రుడు మాట్లాడుతూ, యిపుడు ప్రణయ భాస్కర్ వున్నట్లయితే మీతోబాటు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి, సంక్షేమం గురించి గొంతెత్తే అవకాశం వుండేదని అన్నారు ఈరోజు ఆయన ఆశయం సిద్ధించాలంటే, తెలంగాణా ప్రాంతం గురించి ప్రణయ భాస్కర్ ఆలోచించిన విషయాలన్నింటిని చేయాలని ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వంను కోరుతున్నాను యిపుడే మంత్రివర్యులు శ్రీహరిగారు చెప్పారు అధ్యక్షా, ప్రణయ భాస్కర్‌కు ఏదయితే ఆశయ సిద్ధి ఉందో, కాజీపేట బస్ స్టాండ్ నిర్మాణాన్ని పూర్తిచేసి, వారి స్మారకార్థం ఆయన పేరును బస్ స్టాండ్‌కు పెట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రణయ భాస్కర్ మృతిపట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని నా తరఫున, తెలంగాణా ప్రజల తరఫున కోరుకుంటూ, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను. జై తెలంగాణా

Sri K.R. Suresh Reddy (Balkonda):- Speaker Sir, I whole-heartedly support the condolence motion moved by the Hon'ble Chief Minister.

Si, the unkindly act of nature, today, has deprived this august House of a very young Legislator. At a time, when the younger Legislators are becoming the key players doing the role of administrators and at such a juncture when we lost

Sri Pranay Bhasker, it is not only a loss to his Constituency and his District but the loss also is felt by this entire House.

My association with Sri Pranay Bhasker had started in December, 1994. When we met each other for the first time in this House, he was one of the youngest Ministers in the Government and he used to discuss the issues with his party colleagues and used to come and mingle with other Members of the House irrespective of party affiliations and take the opinions on various issues for a better administration. Sri Pranay Bhasker really showed his true talent in the role of a road-side dhaba owner in the recently concluded cultural events for the Legisltors. He has really exhibited his hidden talent during those events.

I deeply and sentimentally can nevery forget the gesture of Sri Pranay Bhasker on that day with your kind permission when you allowed me to make a special mention on the neglect of certain backward areas in the State, Sri Pranay Bhasker who was in the inner lobby came and told me that owing to certain inhibitions he and some of his party colleagues were not in a position to express their opinions, but they totally supported the issue of development of backward areas. The backward area concept should not be exploited politically, but the true justice for the backward areas should come in the form of an all round development of the State. Special emphasis should be laid on the all round development of the Backward areas on part with the other developed areas.

As a tribute to Sri Pranay Bhasker, I request this august House to adopt a resolution and I also request the Hon'ble Chief Minister to consider the plea of all the people of Telangana for formation of a Telangana Development Council which would not only create the confidence among the people, but also would go a long way in strengthening the interests of the State as a whole.

I take this opportunity of conveying my heart-felt condolences to his family members on his death which is an irreparable loss for them and I also thank you for giving me this opportunity.

10 40 ఉ. శ్రీ బండి పుల్లయ్య (మహబూబ్‌నగర్).- అధ్యక్షా, ప్రణయ భాస్కర్‌గారు చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరంగా ఉంది ప్రణయ భాస్కర్‌గారు చిన్నతనంనుంచే రాజకీయ నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి విద్యార్థి దశనుంచే రాజకీయాల్లో చాలా చురుగ్గా పాల్గొనడమే కాకుండా వరంగల్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రజలు, యువకులతో సత్సంబంధాలను పెంచుకొని అందరితో స్నేహశీలిగా వుంటూ వరంగల్ పట్టణంలో పేరు పొందిన వ్యక్తి ఆయన ఆయన విద్యార్థి దశలో ఆర్ట్స్ కాలేజీలో జరిగిన ఎన్నికలలో పోటీచేసి జనరల్ సెక్రటరీగా గెలవడమే కాకుండా అభ్యుదయ రాజకీయాలో చురుగ్గా పాల్గొన్నారు మా ప్రాంతంలో వారసత్వంగా రాజకీయాలలోకి వచ్చిన వ్యక్తులు ఎంతోమంది కనపడుతుంటారు ఆయన అలా కాకుండా చిన్నతనంనుంచే స్వయంకృషితో పైకి వచ్చిన వ్యక్తి ఆయన ఎన్ టి రామారావుపట్ల బాగా ఆకర్షితులై 1984 లో ప్రజా సామ్య పరిరక్షణకొరకు జరిగిన పోరాటంలో బాగా స్ట్రెయిన్ తీసుకొని అప్పటినుంచి 1994 లో తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చేవరకూ అక్కడ ప్రజలనూ, యువకులనూ సమీకరించిన వ్యక్తి ఎవరయ్యా అంటే ఆ వ్యక్తి ప్రణయ భాస్కర్‌గానే గుర్తించాలి. ఎందుకంటే అక్కడ ఏ కార్యక్రమం జరిగినప్పటికీ అందులో పాల్గొనేవారిలో 75 శాతం మంది ప్రణయ భాస్కర్ పక్షాన వచ్చిన యువకులే ఆ విషయం అందరికీ తెలిసిందే. ఎంతో కష్టకాలంలో ప్రజలనూ, యువకులనూ సమీకరించి ఎన్నో కార్య క్రమాలను ముమ్మరం చేసిన వ్యక్తి ఆయన అంతేకాకుండా 1985 లో మండల్ కమీషన్ వచ్చినప్పుడు బలహీనవర్గాల హక్కులకోసం ఎన్నో సెమినార్లు నిర్వహించి ప్రజల్లో, యువతరంలో, విద్యార్థులలో చైతన్యం కల్పించి వారందరి మన్ననలను పొందిన వ్యక్తిగా, బలహీనవర్గాల నాయకుడిగా పేరుపొందిన వ్యక్తిగా మనం వారిని గుర్తించవలసి వుంది వారు క్రీడల మంత్రిగా వుండడమే కాకుండా స్వయంగా క్రికెట్ ప్లేయర్‌గా వుండి ఆ ప్రాంతంలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలన్న ఆకాంక్ష వారికి ఎంతగానో ఉండింది యువత ప్రోత్సాహంతో వారు రాజకీయాలలో నిలబడగలిగారు కాబట్టి యువతను ప్రోత్స హించాలన్న ఆలోచనతో అక్కడ అసంపూర్తిగా మిగిలిపోయిన స్టేడియంను ఇతరులు ఎంక్రోచ్ చేస్తున్న సమయంలో 15 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించి ప్రహరీ గోడను నిర్మించడం జరిగింది అదే విధంగా అక్కడ క్రీడాకారులకొరకు హాస్టల్ వసతి లేని పరిస్థితులలో హాస్టల్ వసతిని కూడా ఏర్పాటుచేయడం జరిగింది. అదేవిధంగా అన్ని క్రీడా సంఘాలకు ఆ ప్రాంగణంలోనే గదులను ఏర్పాటుచేయాలన్న ఆలోచన వారికి వుండింది అదే విధంగా మా జిల్లాలో ఒక్కటి కూడా స్టేడియం లేదు. కాబట్టి అక్కడ ఇండోర్ స్టేడియంను నిర్మించవలసిన అవసరం ఉంది. గతంలో రంగారావుగారు ఇండోర్ స్టేడియం నిర్మాణానికి

శంఖుస్థాపన చేసి వదలిపెట్టి వెళ్ళడం జరిగింది ఇప్పటికీ అది పూర్తి కాని పరిస్థితి వుంది కాబట్టి ఇండోర్ స్టేడియం నిర్మాణం జరగవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను ఇందాకా శ్రీహరిగారు చెప్పినట్లు వారికి బస్ స్టేషన్‌ను నిర్మించాలన్న తపన కూడా ఉండింది అయితే వరంగల్ జిల్లాలో అనేకచోట్ల బస్ స్టేషన్స్ ఉన్నాయి, బస్ స్టేషన్ల నిర్మాణం అనేది రొటీన్‌గా గవర్నమెంట్ ఏర్పాటు చేస్తూ ఉంది కాబట్టి ఎప్పుడైనా బస్ స్టేషనును నిర్మించవచ్చు కాని ఇండోర్ స్టేడియం నిర్మాణం వరంగల్లులో ఒక ప్రత్యేకత సంతరించుకుంది అందువల్ల వారి జ్ఞాపకార్థం యువకులు, విద్యార్థులకు ఉపయోగకరంగా వుండే విధంగా ఇండోర్ స్టేడియం నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇకపోతే ప్రణయ భాస్కర్‌గారు అనారోగ్యంగా వున్నప్పుడు చికిత్సకు అవసరమైన డబ్బుకొరకు ముఖ్యమంత్రిగారితో మాట్లాడేందుకు నన్ను కూడా రమ్మన్నారు అయితే నేను వెళ్ళేసరికి ఆలస్యం అయింది ఈలోగా వారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి వస్తుంటే నేను వారికి ఎదురయ్యాను వారి ఆపరేషన్‌కొరకు అమెరికా వెళ్ళిరావడానికి ముఖ్యమంత్రిగారు 20 లక్షల రూపాయలు శాంక్షన్ చేసేందుకు ఒప్పుకొన్నందుకు వారు చాలా సంతోషపడ్డారు. అందుకు నా తరఫున, జిల్లా ప్రజల తరఫున ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను ప్రణయ భాస్కర్ మృతిపట్ల చింతిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా తరఫున, మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి రమేష్‌బాబు (వరంగల్) – అధ్యక్షా, మిత్రులు దాస్యం ప్రణయ భాస్కర్ మృతిపట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ నేనుగానే, మా జిల్లా శాసనసభ్యులుగానే, ప్రజలుగానే ప్రణయ భాస్కర్‌గారి మరణాన్ని ఇంకా జీర్ణించుకోలేక పోతున్నామని మనవిచేస్తున్నాను గత 20 సంవత్సరాలుగా మేమంతా ఎంతో చనువుగా ఉండేవాళ్ళం నాకంటే వారు 6 సంవత్సరాలు చిన్న లా చదివేటప్పుడు నాకంటే ఒక సంవత్సరం జూనియర్‌గా వున్నారు 3 సంవత్సరాలు మేము ఒకే చోట చదువుకున్నాం మేము ఫైనల్ ఇయర్‌లో వుండగా 1982 మార్చిలో ఎన్ టి రామారావుగారు తెలుగుదేశం పార్టీని ఏర్పాటుచేసినప్పుడు మా అందరికీ ఎనలేని ధైర్యాన్ని చెప్పి ఈ ప్రాంతీయ పార్టీలో మేమంతా చేరడానికి ప్రోత్సహించింది ప్రణయ భాస్కర్‌గారేనని మనవి చేస్తున్నాను. వారు వెనుకబడినవర్గాలకు చెందిన నాయకుడు. ఎన్నో యువజన సంఘాలు వారికి మద్దతుగా వుండేవి. మొట్టమొదటిసారిగా మార్చిలో మేము మీటింగ్‌ను ఏర్పాటుచేసినప్పుడు ప్రణయ భాస్కర్‌గారు సుమారు 400, 500 మంది మిత్రులను తీసుకువచ్చి జయప్రదం చేయడం జరిగింది మేము ఏ మీటింగ్‌ను ఏర్పాటుచేసినా అనేక రకాలుగా మద్దతు తెలిపిన వ్యక్తి ప్రణయ భాస్కర్‌గారేనని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను ఆనాడు నాదెండ్ల భాస్కరరావుగారు ఎన్ టి రామారావుగారిని గద్దె దించినప్పుడు జరిగిన ప్రజాస్వామ్య పోరాట సందర్భంలో హనుమకొండ నియోజకవర్గంలో ఎన్నో ఉద్యమాలు, ర్యాలీలు నిర్వహించి, నిరాహారదీక్షలు చేసి, యువత, మహిళలు, బలహీనవర్గాల ప్రజల

మద్ధతును కూడగట్టుకొన్న విషయాన్ని మేమెవరమూ మరిచిపోలేం దయాకర్‌గారు గాని, కడియం శ్రీహరిగారుగానీ – మేమంతా ఎన్ టి రామారావుగారి పిలుపును అందుకొని వరంగల్ జిల్లా ప్రజలకు న్యాయం చేయడానికి ఎంతో ప్రయత్నం చేసిన సంగతి మీ దృష్టికి తెస్తున్నాను ఇంతకుముందు శ్రీహరిగారు చెప్పినట్టు వరంగల్ జిల్లాలో ఎన్నో సమస్యలపట్ల వారెంతో స్పందించేవారు శ్రీహరిగారు ప్రెసిడెంట్‌గా వున్నప్పుడు వారు కార్యదర్శిగా వుండి మేమంతా జిల్లాలోని సమస్యలపట్ల స్పందించి సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేశామని మనవిచేస్తున్నాను 1994 డిసెంబరులో మేమంతా శాసనసభ్యులుగా గెలిచిన తరువాత ఎన్ టి రామారావుగారు వరంగల్ జిల్లాలో ప్రేమాభిమానాలు చూపించే వ్యక్తులలో ప్రణయ భాస్కర్‌గారు ప్రథముడు రామారావుగారు ఆయన అంటే ప్రత్యేక అభిమానం చూపించేవారు వారికి ఆనాడు స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌గా, అదేవిధంగా కడియం శ్రీహరిగారికి సోషల్ వెల్ఫేర్ మినిస్టరుగా అవకాశం ఇచ్చి నప్పుడు మేమంతా కలిసి వరంగల్‌కు వెళ్లినప్పుడు ఆనాడు జరిగిన ఊరేగింపు వరంగల్ జిల్లా ప్రజలెవరూ మరిచిపోలేనటువంటిది అనేక ఆర్చిలు నిర్మించి వేలాదిమంది స్త్రీలు, వయసుపైబడినవారు కూడా ఆరోజున వారికి స్వాగతం పలికిన తీరు ఎన్నడూ మరిచి పోలేనిది అలాంటి వ్యక్తికి ప్రమాదకరమైన జబ్బు రావడం, సి డి ఆర్. హాస్పిటల్‌లో చికిత్స చేయించుకోవడం జరిగింది. వైద్యం చేయించుకొన్న నాలుగు నెలలకు కూడా అసలు వారికి కేన్సర్ వ్యాధి వుందన్న సంగతి మాకు కూడా తెలియదు మేము అందరమూ

10 50 ఉ. నాలుగు నెలల తరువాత తెలుసుకున్నాము అయినా మేము ఎప్పుడూ వారు చనిపోతారని అనుకోలేదు మమ్మల్ని విడిచిపోతారని అనుకోలేదు ఇంకా 5, 10 సంవత్సరాలు ఉండి వరంగల్ జిల్లా ప్రజలకు చక్కటి నాయకత్వాన్ని అందిస్తారని అనుకున్నాము కానీ ఇంత త్వరగా మరణిస్తారని అనుకోలేదు ఆరు నెలల క్రితం ఒకసారి నన్ను అడిగారు వ్యాధి ముదిరిపోతోంది ముఖ్యమంత్రిగారిని అడిగి, బొంబేలో ట్రీట్ మెంట్ తీసుకోవాలి అంటే వారు సహాయం చేస్తారా, మొన్నటివరకూ అటువైపు ఉన్నాను, ముఖ్యమంత్రిగారు సహాయం చేస్తారో, లేదో అని అనుమానంగా ఉంది అంటే మేము వెళ్లి ముఖ్యమంత్రిగారిని అడుగగానే, వారు దయార్ద్ర హృదయంతో వెంటనే, 24 గంటలలోగా రూ. 25 లక్షలు కేటాయించి, సత్వరమే అమెరికాకు పంపేందుకు పాస్‌పోర్టు, వీసా ఇప్పించి, వారితోపాటు ఒక డాక్టర్‌ని కూడా పంపి, ఎంతో ఉదారతను చూపారు ఎన్ని చేసినా వారిని బ్రతికించుకోలేకపోవడం మా జిల్లా ప్రజల దురదృష్టం ఇంతకుముందు జిల్లాకు సంబంధించిన సభ్యుడు బండి పుల్లయ్యగారు చెప్పినట్లు కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మించి, ఆయన తీర్చలేని సమస్యలను తీర్చితే, వారి సమస్యలను అర్థం చేసుకున్నావారం అవుతాము వారు అందించాలనుకున్న సహకారం పేదలకు ప్రభుత్వం తరఫున ఇవ్వాలని మనవిచేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతిని తెలియచేస్తూ, సెలవు తీసు కుంటున్నాను

Dr. G. Vijayarama Rao (Gajwel):- Mr. Speaker Sir, I rise to support the Motion moved by the Hon'ble Chief Minister, in connection with the sad demis of Sri D. Pranay Bhasker.

Sir, Sri Pranay Bhasker, was born in Vaddepalli Village, Warangal District, in a poor family. The poverty and hunger with which he was suffered did not prevent him from acquiring duble M.A. Degrees, in addition to the Law Degree. This indicates the sincere hard working nature of Sri Pranay Bhasker. The same qualities have drawn him into the public life and in Hanumakonda and Vaddapalli villages he was more known to the people, particularly to the poorer sections and Backward Class and Scheduled Caste and Scheduled Tribe people. Wherever these people were in difficulties, he used to attend their problems and thus made an indelible impact on their minds. Sir, he was a known social worker in Warangal District. My association with Pranay Bhasker goes back to 15 years and I had very closely watched different stages of his life like his studenship, his struggle in Telugu Desam Party etc. I had many an occasion to witness public meetings organised by him in Warangal District, which proved quite impressive. After entering into this august House, he was taken into the Cabinet first time and in the first batch. Sir, during his Ministership he was very close and very cordial with every Member and used to respond sincerely to every serious public issue.

Sir, after losing his Ministership, one day in this august House, he came to me and sat by my side and discussed with me the problems existing in Warangal District. He told that several issues were there and particularly drinking water and drainage should be taken care of. He requested me to frame questions on these points and raise the same on the Floor of the House. One of the important things in which he was interested in was to bring Godavari waters in large quantities, which were not being utilised properly but only made to drain into the sea, into some of the Telangana Districts, to meet

the drinking water requirements. His idea was to impress the Hon'ble Chief Minister and the Government to extend permission to utilise these surplus waters. With the inspiration given by him, I raised the same on the Floor of the House, which was discussed at length. The effort made by him indicates, as to how serious and committed he was when dealing with public issues, eventhough he was suffering with severe illness.

Throughout his life, he worked for the upliftment of poorer sections and backward class people. We lost a good friend, whose sad demise was proved irreparable loss to Warangal District, in particular and the State in general.

Sir, I extend my heartfelt sympathies to the members of the bereaved family. I thank you very much for giving me this opportunity.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి) – అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. సోదర శాసన సభ్యుడు స్నేహశీలి, సహృదయుడు, శాంత స్వభావుడు వారి పార్టీ వారినే కాకుండా అందరినీ ప్రేమతో పలకరించే మంచి మిత్రుడు వారు అతి చిన్న వయస్సులోనే వారు చనిపోవడం చాలా బాధాకరం, దురదృష్టకరమైన విషయం ప్రణయ భాస్కర్‌గారు మంత్రిగా ప్రమాణం చేసిన తరువాత నేను వెడితే, ఎంతో ప్రేమతో, నా గురించి తెలియక పోయినా, పరిచయం లేకపోయినా – కల్వకుర్తిలో స్వతంత్ర అభ్యర్థిగా నేను గెలిచాను అనే అభిప్రాయంతో నన్ను ఆలింగనం చేసుకుని, ఎప్పుడు ఎక్కడకు వెళ్ళినా, పలకరించే మహా నాయకుడు మంత్రిగా ఉండగా వారి నాయకత్వంలో శాసనసభ్యుల క్రీడోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని, కార్యక్రమాలలో పాల్గొన్న సోదర శాసనసభ్యులను చాలా ప్రేమతో పలకరించి, వారి సహకారాన్ని తీసుకుని, కార్య క్రమాలను విజయవంతం చెయ్యడానికి వారు తీసుకున్న శ్రద్ధ చాలా గొప్పది అని మనవి చేస్తున్నాను. నేను ఈ శాసనసభలో వారిని మంత్రిగా చూశాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చూశాను. ఎప్పుడయినా కానీ అందరితో చక్కగా మాట్లాడేవారు. మేము చూడక పోయినా, వెనకనుంచి వచ్చి, పలకరించి, ముందుకు వచ్చి, నమస్కారం చేసే గొప్ప సంస్కారం కలిగిన నాయకుడు. కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారు నాయకుడిగా ఉన్నప్పుడు కానీ, ఇప్పుడు కానీ ఎంతో సహకారంగా ఉండేవారు ఈ మధ్యనే నా చిన్న కూతురు వివాహం సందర్భంగా పత్రిక ఇవ్వడానికి వారి ఇంటికి రెండుసార్లు వెడితే వారు

ఇంట్లో లేరు అప్పటికి నాకు ఆయనకు క్యాన్సర్ అని తెలియదు వారు చనిపోతే, నా కుటుంబంలో సోదరుడు చనిపోతే కలిగినంత బాధ కలిగింది. తెలంగాణా ప్రాంతంలో వెనుక బడిన కులానికి చెందిన అభ్యర్థిగా, ఉన్నత సంస్కారం కలిగిన వ్యక్తిగా వారు చనిపోవడం వరంగల్ జిల్లాకే కాకుండా, రాష్ట్రం మొత్తానికి ఎంతో బాధాకరం చివరి దశలో వారు దేని కోసం స్పందించారో, ఆ ప్రాంత అభివృద్ధికోసం గౌరవ ముఖ్యమంత్రిగారి హామీ మేరకు తమ నిర్ణయాన్ని వారు మార్చుకున్నారో, ఆ ప్రకారం ముఖ్యమంత్రిగారు వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి పని చెయ్యాలని కోరుతున్నాను తుఫాను బాధితులకు సహాయం కోసం నేను నా నియోజకవర్గంలో విరాళాలు సేకరించి, అందిస్తే ఆ విషయం తెలుసుకుని, ఒక ఇండిపెండెంట్ సభ్యుడు ఒక మంచి కార్యక్రమం చేశారని, జీవితంలో మనం అధికారంతో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా, ఏ ప్రాంత ప్రజలు బాధలో ఉన్నా, వారికి సహాయం అందించాలని చెప్పి, నా మీద ఎనలేని ప్రేమ కనపరచిన మిత్రులు, సోదరులు ప్రణయ భాస్కర్‌గారి మృతిపట్ల తీవ్రమైన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, బాధలో ఉన్న వారి కుటుంబ సభ్యులను కాపాడడానికి గౌరవ ముఖ్యమంత్రిగారితో పాటు ఆ జిల్లా మంత్రులు, శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హృదయపూర్వకంగా కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

11.00 ఉ. శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) :– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రణయ భాస్కర్ మృతిపట్ల ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఆయన మంచి మిత్రుడు. ప్రణయ భాస్కర్ నిండు నూరేళ్ళ జీవించ వలసిన వ్యక్తి అర్థాయుష్షు పూర్తి కాకుండా 41 సంవత్సరాల వయస్సులోనే చని పోవడం చాలా దురదృష్టకరం మా వరంగల్ జిల్లాకు తీరని లోటు. ప్రణయ భాస్కర్ మంచి శాంత స్వభావి. స్నేహశీలి. మంచి మిత్రుడు. ఎప్పుడూ నవ్వుకుంటూ అన్నా అని పలకరించె మంచి వ్యక్తి అతను చనిపోవడం చాలా బాధాకరంగా ఉంది. ప్రజా సమస్యలపట్ల పేదల పట్ల ఎంతో సేవా దృక్పథం కలిగిన వ్యక్తి.

అధికార పార్టీ శాసనసభ్యుడైనా తెలంగాణా సమస్యలు అసెంబ్లీలో చర్చించబడలేదు. ఇక్కడ సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఈ తెలంగాణా ఎంతో వెనుకబడి ఉంది. తెలంగాణా ప్రాంత శాసనసభ్యుడిగా, వరంగల్ జిల్లా, హనుమకొండ శాసనసభ్యుడిగా ఉండి ఈ ప్రాంతాల గురించి చర్చించక పోవడం విచారకరం అని తన శాసన సభ్యత్వాన్ని లెక్క చేయకుండా రాజీనామా సమర్పించి తద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా చేసిన వ్యక్తి ప్రణయ భాస్కర్. అందరూ తెలంగాణా సమస్యలపట్ల మాట్లాడడం జరుగుతోంది. అటువంటి వ్యక్తి చనిపోవడం దురదృష్టకరం. అతనికి ఒక కోరిక ఉండేది. ఖాజీపేటలో బస్ స్టేషన్ లేదు. ప్రయాణీకులు ఎన్నో కష్టనష్టాలు పడుతున్నారు. అక్కడ బస్ స్టేషన్ కట్టాలన్న కోరిక నెరవేర లేదు. కనుక ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. తప్పక అక్కడ

బస్ స్టేషన్ కట్టినట్లయితే అక్కడి ప్రయాణీకుల సమస్య తీరుతుంది అతని కోరిక నెరవేరుతుంది· అంత మంచి వ్యక్తి మన మధ్య లేకుండా పోవడం, చనిపోవడం చాలా దు:ఖకరం· క్యాన్సర్ వ్యాధి వచ్చిన వారు ఏ పరిస్థితుల్లోనూ బ్రతకరనే అంటారు అదే విధంగా అతనికి క్యాన్సర్ వ్యాధి రావడం, అతనిని ఆ క్యాన్సర్ వ్యాధి కబళించడం జరిగింది· అతని కుటుంబ సభ్యులకు జరిగిన నష్టం తీర్చలేని లోటు· కాని మన తరఫున సానుభూతిని తెలియచేస్తున్నాను· వారికి నా హృదయపూర్వక సానుభూతిని తెలియచేస్తూ, స్వర్గంలో వున్న ప్రణయ భాస్కర్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్· యతిరాజారావు (చెన్నూరు).- అధ్యక్షా, చాలా బాధాకరమైన ఈ సంఘటన మొదటిసారిగా ఈ సభలో ప్రస్తావనకు వస్తున్నప్పుడు వాస్తవంగా నేను ఏమీ మాట్లాడలేని పరిస్థితిలో నాకు ఉండే బాధను వ్యక్తపరుస్తున్నాను అతను జిల్లా స్థాయి నాయకుడు కాగలిగినా, ముందు ప్రజాస్వామ్య పరిరక్షణలో మేము అంతా బెంగుళూరులో ఉన్నప్పుడు బాబుగారి పర్మిషన్‌తో నేను హైదరాబాదులో దిగాను దిగి వరంగల్ వెళ్ళినప్పుడు ఆయన వచ్చి కలిసినప్పుడు మేము ఇక్కడ ఉండే అవకాశం లేదు ఈ కార్యక్రమం అంతా నిర్వహించవలసింది మీరే తిరిగి మీరు ఎన్·టి·ఆర్ ని ముఖ్యమంత్రిగా చేసేంత వరకు విశ్రమించవద్దు అని చెప్పడం జరిగింది· అదే మాదిరిగా ఎన్·టి రామారావుగారు ముఖ్యమంత్రిగా అయ్యేంతవరకు నిరాహారదీక్షలు, నిరసన దీక్షలు చేస్తూ కలక్టరేట్ ముందు నిరసన దీక్షలు చేస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వచ్చారు· 1985లో నేను మంత్రి అయిన తరువాత నా నియోజకవర్గం యొక్క పూర్తి బాధ్యత వారికి ఇవ్వడం జరిగింది· సభ్యత్వాన్ని కాని, ఆర్గనైజేషన్ కాని అన్ని ఆయనకు అప్పచెప్పడం జరిగింది అతని వల్ల ఆ ఒక్క నియోజకవర్గంలో ఎక్కువ సభ్యత్వం రావడం జరిగింది జిల్లా స్థాయిలో నాయకుడిగా గుర్తింపు రావడం జరిగింది· జిల్లా స్థాయిలో నాయకుడిగా ఏర్పడిన తరువాతనే ఆరోజున ఉన్న అధ్యక్షులు రామారావుగారు, ప్రధాన కార్యదర్శి బాబుగారు శ్రీహరి పేరు, భాస్కర్ పేరు ఇద్దరినీ ఎన్నిక చేశామని చెప్పడం జరిగింది· ఎన్·టి· రామారావుగారికి నా కోరిక పైన, నా అభ్యర్థన పైన నా పట్టుదల పైన బాబుగారు ఆ ఇద్దరి పేర్లు వ్రాసి ఇచ్చారు· ఆరోజు ఎంతో కొంత వ్యతిరేకత ఉన్న మాట వాస్తవం అయినా ఆ ఇద్దరి నియమాకం పూర్తి చేయించడం జరిగింది

1989లో నాకు బాగా జ్ఞాపకం ఉంది నాచారం స్టూడియోలో టికెట్ల పంపిణీ జరుగుతోంది ఆ రోజున ఈయన పేరు లిస్టులో లేదు· అంతా ఫైనలైజ్ అయిపోయిందని ఆ పేర్లు చదవడం జరిగింది మొత్తం లిస్టులో ఒక్క బి·సి· కూడా లేరు కదా అని నేను అడిగాను· ఒక పిల్లగాడి మీద నా అభిప్రాయం చెప్పడం అతని పేరు వస్తే బాగుంటుందని అనడం బాబుగారి సరయిన డెసిషన్ అని వారు ఆమోదించడం జరిగింది· ఒక అభ్యర్థి నిర్ణయం అయినప్పటికే కూడా ఆ పేరు కొట్టేసి భాస్కర్ పేరు వ్రాశారు· అప్పుడు గెలవలేదు కాని 1994 లో గెలవడం మంత్రి కావడం జరిగింది· మామూలుగా ఎవరయినా

మంత్రి అయితే శాసనసభ్యులు వెళ్ళి వారికి శుభాకాంక్షలు తెలియచేయడం ఆచారం కాని అతనే స్వయంగా వచ్చి పూలదండ తీసుకువచ్చి నన్ను అభినందిస్తూ నాకు శుభాకాంక్షలు తెలిపారు. మొదటినుంచీ కూడా ఎంతో ఆప్యాయంగా ఉన్నారు. ఆయన మంత్రిగా ఉండి కూడా నేను వెళితే లేచి నిలబడి మాట్లాడేటటువంటి శిష్యుడు అనుకోండి, సహచరుడు అనుకోండి అటువంటి మిత్రుడిని నేను నా జిల్లా పోగొట్టుకుని ఎంతో బాధపడుతున్నాము

11.10 ఉ. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. డబ్బు గురించి ఇబ్బంది లేదు ప్రభుత్వం తరఫునుంచి వెళ్ళమని చెప్పండి కావలసిన ఫార్మాలిటీస్ అన్నీ తరువాత పూర్తి చేస్తాము అని చెప్పి వీసా వారి పేషీద్వారా యివ్వడం జరిగింది ఈ విధంగా 20 లక్షల రూపాయలకు పైన అయ్యే సొమ్మును అంత ఉదారంగా ఇచ్చారు స్వయంగా ఆయన ఇంటికి కూడా వెళ్ళి మాట్లాడి నిమ్స్‌లో చేర్పించారు. ఇన్ని చేసిన తరువాత కూడా వారు చనిపోవడం జరిగింది ఇలాంటి సందర్భంలో ఆక్సిజన్ పెట్టించలేదనే ఘోరమైన నింద ముఖ్యమంత్రిగారి మీద వేయడం అనేది చాలా విచారకరం చనిపోయిన వారు ఎవ్వరు అనేది కాదు తెలుగుదేశం పార్టీ వారు చనిపోతే దానిని కూడా రాజకీయం చేయడం అనేది సిగ్గుచేటు తెల్లవారితే ఆయన చనిపోతాడు అనగా ముందు రోజు నేను స్వయంగా వెళ్ళి ఆయనను చూసాను ఆక్సిజన్ కూడా వున్నది. ఆయనకు మాట్లాడే శక్తి లేదు ఇంత ఖర్చు చేసిన ముఖ్యమంత్రిగారు ఆక్సిజన్ పెట్టించలేదని చెబితే అది నమ్మడానికి అవకాశం వున్నదా? అభివృద్ధి సమీక్షా మండలిలో ఒక కాంగ్రెస్ శాసనసభ్యుడు ఈ విధంగా మాట్లాడడం జరిగింది. ఇది బాధాకరమైన విషయం

(అంతరాయం)

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్) – వున్న వాస్తవాలు చెప్పాము

శ్రీ ఎన్. యతిరాజారావు – ఏది ఏమయినా దీనిని వివాదస్పదం చేయడం విచారకరం ఒక్క మాట మీద దాదాపు 20 లక్షల రూపాయలు ఇచ్చిన ముఖ్యమంత్రి ఆక్సిజన్ ఖర్చు ఎంత, దాని వ్యవహారం ఎంత అనేది చూడకుండా ఆక్సిజన్ పెట్టించలేదనేది చాలా విచారకరం ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం) – అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రణయ భాస్కర్ మృతపట్ల ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. జిల్లాలో ఒక యువకుడు మొదటిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నిక అయిన తరువాత జిల్లా అభివృద్ధి కోసం బాగా పని చేయాలనే ఉత్సాహంతో పని చేశారు అతను ఎన్నిక అయిన తరువాత ఒక సంవత్సరం కాలం పాటు ప్రజలకు బాగా సేవలు అందించగలిగారు ఆ తరువాత వారికి వచ్చిన జబ్బు వలన ప్రజలకు ఎంతో సేవ చేయాలనే తపన వున్నా మానసికంగా, శారీరకంగా కొన్ని

ఇబ్బందులు వుండి ఎక్కువ సేవ చేయలేని పరిస్థితి వచ్చింది ప్రధానంగా పేద ప్రజల పక్షాన వుండి బాగా సహకారం అందించే వారు వారి నియోజకవర్గం అయిన హనుమకొండలో పేద ప్రజల ఇళ్ళు తొలగిస్తున్న సందర్భంలో, ఆ పేద ప్రజలు ఆందోళన చేసిన సందర్భంలో వారు అక్కడ వుండి ఉద్యమంలో పాలుపంచుకొని పేదలకు రక్షణ కల్పించి పేదల ఇళ్ళు తొలగించకుండా పట్టాలు ఇప్పించే హామీ ఇచ్చారు ఆ ప్రకారంగా దాదాపు 600 మందికి పట్టాల పంపిణీ చేసిన నాయకుడిగా పేద ప్రజల మనసులలో నిలిచారు అదే విధంగా వారు మంత్రి అయిన తరువాత క్రీడల కోసం యువజన పాలసీని రూపొందించే విషయంలో ఈ రాష్ట్రంలో వుండే అన్ని యువజన సంఘాలను సూచనలు యివ్వమని సమావేశం ఏర్పాటు చేశారు యువజన సంఘాల సలహాలు తీసుకొని, యువజన పాలసీని రూపొందించడానికి కృషి చేశారని చెప్పడంతో అతిశయోక్తి లేదు. వారు ప్రధానంగా ఒక మాట ఎప్పుడూ చెబుతూ వుండే వారు రాజకీయాలలోకి వచ్చినా ఈ మంత్రి పదవులు, ఎం ఎల్ ఏ పదవులు శాశ్వతం కావు ప్రజలతో రిలేషన్‌షిప్ అనేదే శాశ్వతంగా వుంటుంది నేను మంత్రిగా కానీ, ఎం.ఎల్.ఏ.గా కానీ ఫీల్ కావడం లేదు. ఆఫీసర్స్‌తో మాట్లాడేప్పుడు కూడా వారు ఆ విధంగా ఫీల్ కాలేదు రిలేషన్‌షిప్ పద్ధతిలోనే మాట్లాడే వారు వారు తక్కువ సమయంలోనే యువజన పాలసీని రూపొందించడంతో బాటు ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు తీసుకొన్నారు. కాజీపేటలోని బస్ స్టేషన్ నిర్మాణం వున్నది కాబట్టి దానికి వారి పేరు పెట్టాలని, ముఖ్యమంత్రిగారు దీనిని ఆమోదించాలని కోరుతున్నాను వారు క్రీడల శాఖామంత్రిగా వున్నప్పుడు వరంగల్‌లో లాల్‌బహాదూర్ స్టేడియం లాంటి ఇండోర్ స్టేడియంను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన పెట్టారు కాబట్టి దానిని కూడా ఏర్పాటు చేయాలని, వారి పేరు పెట్టాలని కోరుతూ ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె బాపిరాజు (అత్తిలి) – అధ్యక్షా, ప్రణయ భాస్కర్‌గారు యువకుడు చిన్న వయస్సులోనే మానవతావాది అని అనిపించుకొన్న మహానుభావుడు నిజంగా ఎవ్వరయినా, ఎప్పుడయినా ఈ లోకాన్ని వదిలిపెట్టి వెళ్ళవలసిన వారమే ముఖ్యమంత్రిగారు చెప్పినా ఎవ్వరు చెప్పినా అది తథ్యం. పుట్టిన ప్రతివారు గిట్టక తప్పదు. కానీ ఈ యువకుడు చిన్న వయస్సులోనే మంచి పేరు తెచ్చుకొని మన మధ్య లేకుండా వెళ్ళారు. నేను వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా వున్నప్పుడు వారితో నాకు పరిచయం అయింది ఆయనలో వున్న సౌమ్యాన్ని ఇప్పుడు గుర్తు తెచ్చుకొంటున్నాను. ఆయన మంత్రి అయిన తరువాత నా దగ్గరకు వచ్చి తమరు మా ప్రాంతం ఇన్‌ఛార్జ్ మంత్రిగా చేశారు రెండు సబ్ స్టేషన్లు పూర్తిచేసిన కార్యక్రమం కానీ, మంచి నీటికి జనరల్ ఫండ్స్‌లో 15 శాతం కంటే ఖర్చు పెట్టకూడదన్న దానిని స్కై యీజ్ ద లిమిట్ అని బోర్‌వెల్స్, పంపుసెట్ల విషయంలో చేసిన నిర్ణయం నాకు నచ్చింది కాబట్టి తమరి సలహా నాకు కావాలని అన్నారు. ఆయన మంత్రిగా వుండి నా సలహా కావాలని అనడం ఆయనలో వున్న గొప్ప లక్షణం. మంత్రి అయిన తరువాత మంత్రి పదవితోబాటు అహంకారం వస్తుంది కానీ వీరి విషయంలో

మాత్రం చిన్న వయస్సులో స్టేట్ మంత్రిగా వుండి కూడా నా దగ్గరకు వచ్చి నాకు మంత్రి పదవి వచ్చింది కానీ తమ లాంటి పెద్దల సహకారం వుండాలని వారు అంటే నాకంటే చాలా ఎత్తుకు ఎదిగి వున్నావు, ఆ గొప్ప లక్షణమే నిన్ను కాపాడుతుంది, అన్నాను ఆయన అలా మాట్లాడినందులకు నేను ఎంతో గర్వపడ్డాను ఎప్పుడు వారు కనబడినా, చెరగని చిరునవ్వు, ముఖానికి బొట్టు, నలగని చొక్కా, మాట స్పష్టం భాషలో కానీ, ప్రవర్తనలో కానీ, పార్టీరహితంగా నిలబడ్డారు. అందరు పార్టీరహితంగా వున్నామనే చెబుతారు, కానీ మనసా, వాచా వారు దానిని ఆచరించారు ఇప్పుడు అలాంటి వ్యక్తి మన దగ్గర లేరు కాబట్టి వారి గుర్తింపు కోసం ఇది చేయాలి, ఇది చేయాలని జ్ఞాపకం చేస్తున్నారు [illegible] ఎమ్మెల్యేగా ఇన్ని [illegible] శాసనసభ్యుడిగా వున్నప్పుడు నిర్లక్ష్యం చేసి, [illegible] అందరికి అలవాటయిపోయింది [illegible] [illegible] పని చేసి పెట్టమని అన్నారు అలాగే [illegible] ఎం ఎల్ ఏ [illegible] ఆయన కోరిక పెండింగ్‌లో వున్నది [illegible] [illegible]గారు కూడా ఏదో [illegible] అది చేయండి తమ ద్వారా మేము కోరేది ఏమి [illegible] ఏదో పార్టీపరంగా మా అదృష్టం కొద్దీ ప్రజల చేత ఎన్నుకోబడి వున్నాము కాబట్టి మనమందరిం ఒక కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాము కాబట్టి శాసనసభ్యుల ఒపీనియన్ తీసుకొని ఎం ఎల్ ఏ గా ఒక మంచి పని చేసి వెళ్ళారని అనిపించుకోడానికి ఒక్క మంచి
11 20 ఉ పని చేయడానికి అవకాశం ఇవ్వండి. ఒకటే నేను కోరేది - ఎం ఎల్ ఏ అయినందుకు ఒక శాశ్వతమైన పని అంటూ చేస్తే సరిపోతుంది ప్రతి ఒక్క సభ్యుడు బ్రతికి వున్నప్పుడే ప్రపోజల్స్ పెడితే బాగుంటుంది ప్రణయ భాస్కర్ మృతికి చిహ్నంగా శ్రీహరిగారినుండి మంచి ప్రపోజల్ వచ్చినందుకు సంతోషిస్తూ, ఆ విషయం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో రియాక్ట్ అయి. ఆయన (ముఖ్యమంత్రి) నవ్వుతూ ఉన్నాడు అలా నవ్వుతూనే రెండేళ్ళు గడిచిపోయింది . దయ ఉంచి ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని, పార్టీరహితంగా అందరిని కలుపుకోవాలనే దానికి ఉదాహరణగా ప్రతి నియోజకవర్గంలో శాశ్వతమైన పనిచేసి, అది కూడా ప్రభుత్వం ఇచ్చుకోగలిగే పని, శాసనసభ్యుల గౌరవం కాపాడాలని సూచిస్తూ, ఆ మహానుభావుడి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రత్యేకంగా సానుభూతి ప్రకటిస్తూ, తమరి ద్వారా సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వై. ఎల్లారెడ్డి - అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ, మిత్రులు ప్రణయ భాస్కర్‌గారి మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్నాను

ప్రణయ భాస్కర్‌గారు ఉన్నత విద్యావంతుడు, యువకుడు, యువతకు ఆశాజ్యోతి, బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆధారాభిమానాలు సంపాదించుకున్న నాయకుడు ఇంత చిన్న వయస్సులోనే ఆయన చనిపోవడం తెలుగుదేశం పార్టీకి, హనుమకొండ నియోజక వర్గానికి, వరంగల్ జిల్లాకే కాకుండా, ఈ రాష్ట్రానికే తీరని లోటు వారు విద్యార్థి

దశనుండే విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించి, చురుకుగా పాల్గొని మంచి విద్యార్థి నాయకులుగా పేరు పొందారు ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి, ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంతో సేవ చేశారు ఆ తరువాత వారు 1994 ఎన్నికల్లో శాసనసభలో ప్రవేశించి, వెంటనే అప్పటి గౌరవ ముఖ్య మంత్రి ఎన్ టి రామారావుగారి మంత్రివర్గంలో మంత్రిగా చేరడం, వారి యొక్క పోర్టు ఫోలియో ద్వారా మంచి కార్యక్రమాలు నిర్వహించి కార్యదక్షత కల్గిన మంత్రిగా పేరు సంపాదించాడు దురదృష్టం ఏమిటంటే, ఆయనకు భయంకరమైనటువంటి క్యాన్సర్ రావడం, అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించిన తీరు, వారికి సహాయం [illegible] తీరు, చాలా ఉదారంగా, ఏ విధంగా అయినా [illegible] కోవాలనే [illegible] ముఖ్యమంత్రి [illegible] [illegible] ఆరోగ్యానికి [illegible], మరుసటి రోజుల్లో అమెరికాకు [illegible] దగ్గరకు వచ్చి ఒక చిన్న పని ఉంది [illegible] ఫోన్ చేస్తే నేను వచ్చే వాడిని కదా" అని ఆ [illegible] సమస్యలపట్ల మంచి అవగాహనతో, ప్రజలకు [illegible] దగ్గరకు రావడం జరిగింది మరుసటి రోజు అంటే ఆయన అమెరికాకు వెళ్లేటప్పుడు, [illegible] వారి ఇంటికి వెళ్లడం జరిగింది. ఆ రోజున ఆయన నన్ను [illegible], మాట్లాడిన తీరు నేను జన్మలో మరచిపోలేను అసలు ఎంత పెద్ద రోగంతో మరుసటి రోజు అమెరికాకు చికిత్స కోసం వెళ్ళుతూ కూడ, ఆయన ముఖకవళికల్లో ఆందోళన [illegible] ఇతరత్రా బాధ కాని ఎక్కడ చూపించకుండా మాట్లాడారు అది ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది. అటువంటి వ్యక్తి చనిపోవడం నిజంగా దురదృష్టకరం ప్రత్యేకించి గౌరవ నాయులు శ్రీహరిగారు చెప్పినట్లు, ప్రణయ భాస్కర్‌గారు చాలా కాలంనుండి పోరాడుతున్న కాజీపేట బస్‌స్టాండ్, అదే విధంగా అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియాన్ని పూర్తి చేయ వలసిందిగా నేను మీద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ టి. దేవేందర్‌గౌడ్.– అధ్యక్షా, పెద్దలు, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ఈనాడు చిన్న వయస్సులోనే ఒక యువకుడిని మనం కోల్పోయినందుకు చాల బాధాకరంగా ఉంది. నేను వారి అంత్యక్రియలకు కూడ వెళ్లాను అక్కడ ఎంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ముఖ్యంగా యువకులు ఆ అంత్యక్రియల్లో పాల్గొని, వారంతా తమ కుటుంబ సభ్యుడిని కోల్పోయినంతగా బాధపడుతూ, ప్రణయ భాస్కర్‌గారు వారితో ఏ విధంగా

మసలుకొనే వారో ప్రతి ఒక్కరితో ఎంత సన్నిహితంగా మెలిగేవారో చెపుతూ బాధపడ్డారు చిన్న వయస్సులోనే చనిపోవడం చాల దురదృష్టకరం ప్రతి సబ్జెక్టుపై చాలా స్పష్టమైన అవగాహన ఉన్నటువంటి వ్యక్తి వెనుబడిన తరగతుల వారు ఎదుర్కొంటున్న సమస్యలపైన అనేక సందర్భాల్లో నా దగ్గరకు ప్రస్తావన తెచ్చి, ఏ విధంగా ఆ సమస్యలు పరిష్కరించ బడతాయో అని, ఎప్పుడు సావకాశం వచ్చినా ఖచ్చితంగా వాటి ప్రస్తావన తీసుకొని వచ్చే వారు పెద్దలు, పూజ్యులు, ఎన్.టి. రామారావుగారు మంత్రివర్గంలో వారు నాకు సహచరుడుగా ఉన్నప్పుడు అనేక సందర్భాల్లో అనేక సమస్యల గురించి నాతో చెప్పేవారు మరణించిన వ్యక్తి గురించి అనవసరంగా రాజకీయం చేయకుండా, అది మంచి పద్ధతి కూడ కాదు, వారు తలపెట్టిన కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరుతున్నాను

ఆయనకు ఇద్దరు పిల్లలు చాల చిన్న వయసులో ఉన్నారు వారిని చూస్తూ ఉంటే ఎంతో బాధగా ఉంది వారి కుటుంబానికి నా యొక్క ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి – అధ్యక్షా, ఉన్నత విద్యావంతుడు, మంచి సంస్కార వంతుడైన మిత్రుడు శ్రీ ప్రణయ భాస్కర్‌గారి మృతిపట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని నేను మనఃస్ఫూర్తిగా బలపరుస్తూ, ప్రణయ భాస్కర్‌గారి గురించి చాల మంది అనేక విషయాలు చెప్పడం జరిగింది అయితే ఈ మధ్యకాలంలో కొంత గ్యాప్ వచ్చినప్పటికీ, తిరిగి తన మాతృసంస్థ అయిన తెలుగుదేశం పార్టీలోకి, ఆయన ఆరోగ్యం కోసమే కాకుండా, నియోజవర్గ అభివృద్ధి, జిల్లా అభివృద్ధిని కాంక్షిస్తూ, రావడం జరిగింది. ఈవేళ ముఖ్యమంత్రిగారి సమర్థవంతమైన నాయకత్వంలో పనిచేయాలనే ఉద్దేశ్యంతో మాతృసంస్థలోకి వచ్చిన తీరు గురించి ప్రత్యేకంగా చెప్ప నవసరం లేదు అయితే ఉన్న స్వల్పకాలంలో మంత్రిగా పనిచేసినపుడు, నా నియోజక వర్గానికి వారు రావడం జరిగింది ఆయన తన పోర్టుఫోలియో మీద మంచి గ్రిప్ సంపా దించగలిగాడు. ఒక యువకుడిగా కీలకమైన శాఖ నిర్వహిస్తున్న సందర్భంలో అనేక ఒత్తిడు లకు లోనయినప్పటికీ, ప్రశాంతంగా, వాటిని పరిష్కరించిన తీరును గమనించినట్లయితే వారి యొక్క పరిపాలన దక్షత మనకు తెలుస్తుంది అటువంటి ఉన్నత ఆశయాలు, అభిప్రాయాలను కలిగిన నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరం ఆ జిల్లా వాసులకే కాదు యావత్ యువతకు దురదృష్టకరం ఆ నియోజకవర్గం టికెట్ కోసం ఆనాడు చాల మంది యువకులు, "ప్రాణాలు అయినా అర్పిస్తాం, ప్రణయ భాస్కర్‌ను గెలిపిస్తాం" అని చేసిన నినాదాలు ఇప్పటికీ మేము మరచిపోలేకుండా ఉన్నాం యూత్‌ను ఆకట్టుకోవడం చాలా కష్టం అయినా ఆయన వారి అభిమానాన్ని నిలబెట్టుకొని, కాపాడుకోగలిగాడు అది ఒక్క ప్రణయ భాస్కర్‌కే దక్కింది. ఆ జిల్లా అభివృద్ధితోబాటు, రాష్ట్రానికి ఇతోధిక సేవలు అందించవలసిన తరుణంలో ఆయన చనిపోవడం దురదృష్టకరం ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ, సెలవు తీసుకొంటున్నాను

11 30 ఉ మిస్టర్ స్పీకర్:- ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ దాస్యం ప్రణయ భాస్కర్‌గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది

శ్రీ దాస్యం ప్రణయ భాస్కర్‌గారు 1994లో మొదటిసారిగా హనుమకొండ నియోజక వర్గంనుండి శాసనసభకు ఎన్నికయ్యారు. వీరు శ్రీ ఎన్ టి. రామారావుగారి మంత్రి వర్గములో క్రీడలు, యువజన సర్వీసుల శాఖామంత్రిగా పనిచేశారు.

వీరు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ 1997, జూలై 6వ తేదీన మృతి చెందారు వీరి వయస్సు 41 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము

(సభ్యులందరూ లేచి రెండు నిముషముల పాటు మౌనం పాటించారు)

Mr. Speaker:- The House is adjourned to meet again at 9.00 a.m. on Tuesday, the 22nd July, 1997.

(The House then adjourned at 11.32 a.m. to meet again at 9.00 a.m. on Tuesday, the 22nd July, 1997).

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 182